నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 27, మార్చి 2026 పేజీలు:4



# మాటేడులో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

- గ్రామ దేవాలయ పారువేట శోభాయాత్రలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి
- గ్రామంలో సంప్రదాయబద్ధంగా జరిగే ఈ పారువేట ఉత్సవానికి ఎంతో విశిష్టత: ఝాన్సీరెడ్డి

2





# మైనర్ బాలిక లైంగిక కేసులో ఉద్రిక్తత

- నిందితుడి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు
- ఆందోళన చేపట్టిన బాధితుల అరెస్ట్
- బెయిల్‌పై విడుదల

2







## మైనర్ బాలిక లైంగిక కేసు ఉదంతంలో ఉద్రిక్తత

- నిందితుడి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు
- ఆందోళన చేపట్టిన బాధితుల అరెస్ట్
- బెయిల్‌పై విడుదల

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 26:

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో మూడవ తరగతి చదివే ఓ మైనర్ బాలికపై అదే పాఠశాలలో పనిచేసే వార్డెన్ లైంగిక దాడికి ప్రయత్నించిన ఉదంతం వనపర్తిలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మైనర్ బాలికపై లైంగిక దాడి ప్రయత్నం జరిగితే పాఠశాల యాజమాన్యం నిందితుడిని పోలీసులకు పట్టించకుండా బాధితులను బెదిరించారని ఆరోపిస్తూ కొందరు బాధితులతో కలిసి శుక్రవారం పాఠశాలకు వెళ్లి కార్లు, బస్సుల అద్దాలు, తరగతి గదుల్లో ఉండే ఫర్నిచర్ ధ్వంసం చేసి నిందితుడుతో పాటు పాఠశాల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు 24 గంటల్లోనే నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కాగా తమ పాఠశాలలో కార్లు, బస్సులు, తరగతి గదుల్లో ఉండే ఫర్నిచర్ ను ధ్వంసం చేసి తీవ్రంగా నష్టం చేశారని పాఠశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు గురువారం అర్ధరాత్రి 9 మందిని అరెస్టు చేసి పట్టణ పోలీసు స్టేషన్ కు తరలించారు. తమకు న్యాయం చేసేందుకు వచ్చిన బాధితులపై పోలీసులు ఎలా కేసులు పెట్టి అరెస్టు చేస్తారంటూ గురువారం ఉదయం పోలీసు స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళన చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ ముందు తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సాయుధ బలగాలను మోహరించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పోలీసు స్టేషన్ ఆవరణకు చేరుకొని బాధితులకు సంఘీభావం ప్రకటించి కక్ష సాధింపు చర్యల్లో భాగంగా బాధితుల పక్షాన నిలిచిన ప్రశ్నించే గొంతుకలను అరెస్టు చేయడం పోలీసులకు తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అరెస్టు అయిన బాధితులను పోలీసులు కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి వారికి బెయిల్ మంజూరు చేశారని ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.









# మాటేడులో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

- గ్రామ దేవాలయ పారువేట శోభాయాత్రలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి

మాటేడు, తొర్రూర్ రూరల్ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 26:

తొర్రూర్ మండలం, మాటేడు గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా.. శ్రీ రాధా వేణుగోపాల స్వామివారి పారువేట శోభాయాత్రలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు, దేవాలయ కమిటీ చైర్మన్లు, సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు.. ఝాన్సీ రెడ్డికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి శోభాయాత్రలో పాల్గొని భక్తులతో మమేకమయ్యారు..భక్తి, శ్రద్ధల మధ్య నిర్వహించిన ఈ ఉత్సవాల్లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో సంప్రదాయబద్ధంగా జరిగే ఈ పారువేట ఉత్సవం ఎంతో విశిష్టత కలిగి ఉందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.అత్యంత వైభవంగా జరిగిన శ్రీ రాధా వేణుగోపాలస్వామి పారువేట శోభాయాత్రలో.. దేవాలయ కమిటీ చైర్మన్లు, సభ్యులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.







# క్రమశిక్షణతోకూడిన విద్య మాత్రమే అత్యున్నత స్థానాలకు చేరుస్తుంది





## ఐఐటి - జి.నీట్ ᴅ ఒలింపియాడ్ టాపర్స్ కు మెడల్స్ ప్రదానోత్సవం గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బీ మహేందర్

నేటి ఫోకస్ న్యూస్ : వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 26

విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణ తో కూడిన విద్య మాత్రమే అత్యున్నత స్థానాలకు చేరుస్తుందని గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బీ మహేందర్ అన్నారు. గురువారం స్థానిక జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ నందు ఫిబ్రవరి నెలలో నిర్వహించిన ఐఐటి . జి. నీట్ ᴅ ఒలింపియాడ్ తరగతి వారిగా ప్రథమ మరియు ద్వితీయ ర్యాంకర్స్ కు అందజేసే కార్యక్రమము స్కూల్ ప్రిన్సిపాల్ ప్రీతి మేడం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివినప్పుడే ఉన్నతస్థాయి మార్కులు సాధించవచ్చు అన్నారు. అనంతరం మంచి మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థులకు మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు .

ఇలాంటి విద్యా బోధన అందిస్తున్న జీనియస్ పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్ వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ పోల వెంకటేశం కస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి డైరెక్టర్ అమరేందర్ రెడ్డి ప్రిన్సిపల్ ప్రీతి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ప్రతి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలి

### -మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్



వనపర్తి నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సును అనుసంధానం చేస్తూ మండల కేంద్రాలకు బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్యే మేఘారెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం అసెంబ్లీ హాల్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన పలువురు ఎమ్మెల్యేలు, ఆర్టీసీ యాజమాన్యంతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. ఈ మేరకు వనపర్తి ఆర్టీసీ డిపోకు కొత్తగా 20 బస్సులు కావాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి మంత్రి దృష్టికి తెచ్చారు. అలాగే బస్టాండ్ వైపు రోడ్డులో డిపో గోడలకు అనుసంధానంగా ఉన్న చిరు వ్యాపార సముదాయాలను వెనకకు జరిపి కట్టుకునే విధంగా రోడ్డు వెడల్పుకు ఆర్టీసీ యాజమాన్యం సహకరించాలని కోరారు. జిల్లా కేంద్రంలో 20 ఎకరాలలో కొత్త ఆర్టీసీ డిపోను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పాత డిపో స్థలంలో పట్టణ అభివృద్ధికి వాడుకునే విధంగా చర్యలు చేపడతామని చెప్పారు. అలాగే వనపర్తి పట్టణంలో రెండు మినీ బస్సులు కేటాయిస్తే పాఠశాల, కళాశాల విద్యార్థులకు, వ్యాపారులు, ఉద్యోగులకు ఉపయుక్తంగా ఉంటుందని మంత్రి దృష్టికి తెచ్చారు.



## గ్రామ భద్రతకు సీసీ కెమెరాల ఏర్పాటు

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 26



గ్రామ భద్రతను బలోపేతం చేసే దిశగా చర్లపాలెం గ్రామంలో కీలక నిర్ణయం తీసుకొని ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో శాంతి భద్రతలను పరిరక్షించడం, నేరాలను అరికట్టడం లక్ష్యంగా ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తొర్రూర్ ఎస్సై ఉపేందర్, గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్, ఉప సర్పంచ్ జీనుగా రవీందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహించారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల గ్రామంలోని కార్యకలాపాలపై పర్యవేక్షణ సులభమ వుతుందని, ఇది ప్రజల్లో బాధ్యతాభావాన్ని పెంచి శాంతియుత వాతావరణానికి దోహదపడు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెరటి యాకూబ్ రెడ్డి, బిరెల్లి మహేందర్ రెడ్డి, జీనుగా అనంత రెడ్డి, కాలుసాని సుధాకర్ రెడ్డి, చీకటి అజయ్ గౌడ్, ధర్మారపు శ్రీను, ధర్మారపు నాగయ్య, ధర్మారపు యాకయ్య, పులిగుజ్జ యాకయ్య, గజ్జి యాకన్న, చిట్టి మల్ల కిరణ్, దర్శనాల మహేందర్, నక్క మహేందర్, కర్ర రామ్మోహన్ రెడ్డి, సముద్రాల సోమయ్య, పెరటి గంగాధర్ రెడ్డి, నక్క నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



### --పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 25

సర్పంచులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అభిప్రాయపడ్డారు. మండలంలోని పెద్ద మంగ్య తండా సర్పంచ్ జాటోతు రామ్ లాల్ గురువారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే యశస్విరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. సర్పంచ్ రామ్ లాల్ ను ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సర్పంచులు గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు దాతల సహకారంతో గ్రామాలు , తండాల్లో మెరుగైన సౌకర్యాలు సమకూర్చాలన్నారు. ప్రజా ప్రభుత్వం గ్రామాలకు రహదారులు, మంచినీరు, నిరంతర విద్యుత్, పెట్టుబడి సాయం, రైతు బీమా వంటి సౌకర్యాలు కల్పిస్తుందని గుర్తు చేశారు. గ్రామ ప్రథమ పౌరులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవికి గుండ్రాతి గుడ్ బై

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్



గోపాల్పేట మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తాడిపర్తి మాజీ సర్పంచ్ గుండ్రాతి గణేష్ గౌడ్ తన పదవికి గుడ్ బై చెప్పారు. జిల్లా కాంగ్రెస్ కమిటీలో ఆయనకు ప్రాధాన్యం కల్పిస్తూ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిని ఇటీవల కట్టబెట్టారు. కాగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో తనపై కక్షసాధింపులకు పాల్పడిన వ్యక్తులను పార్టీలోకి తీసుకొని తనకు తెలియకుండానే ఇందిరమ్మ కమిటీలలో వారికి ప్రాధాన్యం కల్పిస్తూ తనను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై కేసులు పెట్టించిన వారికి ప్రాధాన్యం కల్పించడంలో తాను తీర్ణించుకోలేకపోతున్నానని చెప్పారు. డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి తనపై గౌరవంతో పార్టీలో ప్రధాన కార్యదర్శి పదవి కట్టబెట్టి గౌరవించినప్పటికీ తాను ఎంతో ఆవేదనతో ఉన్నానని పదవికి న్యాయం చేయలేనని ఆవేదన వ్యక్తం చేస్తూ గురువారం పదవికి రాజీనామా చేస్తూ కార్యాలయ కార్యదర్శి తిరుపతయ్యకు అందజేశారు. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీలో సాధారణ కార్యకర్తగా కొనసాగుతానని, కొన ఊపిరి ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని ఆవేదన వ్యక్తం చేస్తూ తన అభిప్రాయం వ్యక్తం చేశారు.



## గ్యాస్ కొరతతో ఆటో డ్రైవర్ల బతుకులు దెబ్బతిన్నాయి: ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య

హైదరాబాద్, మార్చి 26(నేటి ఫోకస్ న్యూస్)

నగరంలో ఆటోలకు గ్యాస్ కొరత తీవ్రంగా మారిందని ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య ఆందోళన వ్యక్తం చేశారు. పలు బ్యాంకుల్లో 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తుండటంతో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్యాస్ లభించక ఆటోలు నిలిచిపోవడంతో రోజువారీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయిందని చెప్పారు.ఇదే పరిస్థితి కొనసాగితే ఆటో కార్మికుల కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే అనేక కుటుంబాలు జీవనోపాధి కోసం కష్టాలు పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని గ్యాస్ సరఫరాను పునరుద్ధరించాలని, ఆటో కార్మికులను ఆదుకోవాలని ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య డిమాండ్ చేశారు.

## శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలకు సుఖశాంతులు కలగాలి: రాగిరి మోహన్ రెడ్డి

నాచారం,మార్చి 26 (నేటి ఫోకస్ న్యూస్ )



నాచారం డివిజన్ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారుమేడ్చల్--మల్కాజ్ గిరి జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపా ధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ శ్రీరాముని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవిం చాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట ఆన ందం నిండాలని, సమాజంలో శాంతి, సౌ హార్దం నెలకొనాలని ఆయన పేర్కొన్నారు. శ్రీరామనవమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని రాగిరి మోహన్ రెడ్డి అభిలషించారు.

# 2026-27 బడ్జెట్ సమావేశంలో 12వ వార్డు సమస్యలపై ప్రస్తావించిన కౌన్సిలర్ పులిమామిడి మమత

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 26:

సదాశివపేట మున్సిపాలిటీలో నిర్వహించిన 2026-2027 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశం మున్సి పల్ కమీషనర్ తౌటం శివాజి, మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిర్రు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి సమావేశంలో 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మ మత పాల్గొని వార్డు ప్రజల సమస్యలను సభాదృష్టికి తీసుకెళ్లారు. పట్టణ అభివృద్ధి, ప్రజా అవసరాలు, మౌలిక వసతుల మెరుగుదలపై సమావేశంలో జరిగిన చర్చల్లో ఆమె చురుకుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 12వ వార్డులో నెలకొన్న రోడ్ల సమస్య, డ్రైనేజి ఇబ్బందులు, తాగునీటి కొరత, వీధి దీపాలు చిన్నవి కాకుండా పెద్దవి ఏర్పాటుచేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రజలకు నిత్యావసరమైన ఈ సౌకర్యాల అభివృద్ధికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని ఆమె అధికారులను మరియు మున్సిపల్ పాలకవర్గాన్ని కోరారు.

అలాగే వార్డు అభివృద్ధి పనులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే విధంగా అమలు జరగాలని ఆమె సూచించారు. ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యతనిస్తూ, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ రూపకల్పన జరగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.




12వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, వార్డు అభివృద్ధి కోసం అవసరమైన ప్రతీ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తూనే ఉంటానని 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత తెలిపారు.

మున్సిపల్ బడ్జెట్ సమావేశం పట్టణ భవిష్యత్ అభివృద్ధికి కీలకంగా మారనున్న నేపథ్యంలో, ప్రజాసంక్షేమం కేంద్రంగా నిధుల వినియోగం జరగాలని పలువురు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా సదాశివపేట పట్టణానికి సమీపంలోని రేజింతల్ శివారులో ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల స్థలంలో స్టేడియాన్ని తొందరగా ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో సదశివపేట పట్టణాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేయాలని కమిషనర్ గారికి విన్నవించడం జరిగింది. రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు మంచి నీటి కష్టాలు రాకుండా చూడాలన్నారు. అదేవిధంగా సదాశివపేటపట్టణంలో వైకుంఠ రథాలు రెండు మాత్రమే ఉన్నాయి కావున అవి ప్రజలకు సరిపోవడం లేదని ఇంకా నాలుగు కొత్తవి కొనుగులు చేసేందుకు బడ్జెట్లో పొందు పరచాలనిఅన్నారు. అదేవిధంగా చిన్న పిల్లలు శారీరకంగా ఎదగాలంటే వారికి అవసరమగు పార్కుల రూపకల్పన చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో తోటి కౌన్సిలర్లు పాత దొడ్డి అనిత, గోపి ప్రియాంక, గారెల గౌరీ దేవి, లక్ష్మిప్రియ, లావణ్య, విశాలి, అపర్ణ పాటిల్, నాగుల మాణెమ్మ, నిఖిత, రోజా, ఉమారాణి, కుతేజ ఫాతిమ, ఎరుకల నర్సింలు, ఫణి క్రిష్ణ, సాతాని శ్రీశైలం, సోమ శేఖర్, శంకర్ గౌడ్, శజ్జి భాయ్, వాజీద్ మరియు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# కాకతీయుల కాలం నాటి మాటేడు గ్రామ దేవాలయ పారువేట శోభాయాత్రలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి









మాటేడు, తొర్రూర్ రూరల్ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 26:

తొర్రూర్ మండలం, మాటేడు గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా.. శ్రీ రాధా వేణుగోపాల స్వామివారి పారువేట శోభాయాత్రలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు, దేవాలయ కమిటీ చైర్మన్లు, సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు.. ఝాన్సీ రెడ్డికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి శోభాయాత్రలో పాల్గొని భక్తులతో మమేకమయ్యారు.. భక్తి, శ్రద్ధల మధ్య నిర్వహించిన ఈ ఉత్సవాల్లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో సంప్రదాయబద్ధంగా జరిగే ఈ పారువేట ఉత్సవం ఎంతో విశిష్టత కలిగి ఉందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. అత్యంత వైభవంగా జరిగిన శ్రీ రాధా వేణుగోపాలస్వామి పారువేట శోభాయాత్రలో.. దేవాలయ కమిటీ చైర్మన్లు, సభ్యులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.